క్లుప్తంగా

నీలగిరి మున్సిపల్ డీఈఈగా కార్తీక్

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎం.కార్తీక్ బదిలీపై వచ్చారు. ఇక్కడ డీఈఈగా పనిచేస్తున్న వెంకన్న మిర్యాలగూడకు బదిలీ కావడంతో జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్తీక్‌ను నల్లగొండకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం కార్తీక్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

దూరవిద్యలో డిగ్రీ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ రూరల్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూర విద్య డిగ్రిలో అడ్మిషన్ కోసం ఆన్‌లైన్‌లో ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక మహిళా డిగ్రీ కళాశాల దూర విద్య కోఆర్డినేటర్ సుంకరి రాజారాం గురువారం ఒక ప్రకటనలో కోరారు.ఇంటర్ సమానమైన ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ పాస్ అయిన వారు డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

మర్రిగూడ : డిండి ఎత్తి పోతల కింద నిర్మాణం చేపడుతున్న ప్రాజెక్టుల డీపీఆర్‌ను ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష గురువారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నీలకంఠం రాములు, యాదయ్య, చేపూరి రాంబాబు, లపంగి పాపమ్మ, వెంకటయ్య, అశోక్, గడగొట్టి వెంకటేష్ ఉన్నారు.

గుండ్రాంపల్లిలో బేటీ బచావో-బేటీ పడావో

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు పౌష్టిక ఆహారంపై, రక్త హీనత, డ్రగ్స్‌నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ లావణ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా, అంగన్‌వాడీ టీచర్‌లు లక్ష్మమ్మ, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

చండూరు : మండలంలోని బంగారిగడ్డ గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో నోట్ బుక్స్, బ్యాగ్స్, మహనీయుల చిత్రపటాలను ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ల రామలింగయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాములమ్మ, ఫౌండేషన్ సభ్యులు పెసర్ల హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు ఎర్రోళ్ల యాదగిరి, రుద్రా రమాదేవి పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపాలని మంత్రికి వినతి

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని కోరుతూ ఆ గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం గురువారం రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. వివిధ అవసరాలకు గుండ్రాంపల్లి గ్రామం నుంచి ప్రతిరోజు వెళుతుంటారని రహదారిపై ఎక్స్‌ప్రెస్‌లను ఆపకపోవటంతో ప్రయాణానికి ఇబ్బంది ఉందని ఆయన మంత్రికి వివరించారు.

భవిత హైస్కూల్ నూతన భవనం ప్రారంభం



పాఠశాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలోని పానగల్ రోడ్డు బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ భవిత హైస్కూల్ నూతన భవనమును గురువారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోదుగు సత్తిరెడ్డి, ప్రిన్సిపాల్ మోదుగు జ్యోతి, ఉపాధ్యాయులు సుధాకర్, నాగేంద్ర శ్రీనివాస్, నాగయ్య, బెంజిమెన్, మౌలానా, నాగరత్నం, గణేష్ పాల్గొన్నారు.

శాలిగౌరారం తహసీల్దార్‌గా యాదగిరి

శాలిగౌరారం: శాలిగౌరారంతహసీల్దార్‌గా యాదగిరి గురువారం బాధ్యతలు చేపట్టారు. తిరుమలగిరిసాగర్ తహసీల్దార్‌గా పనిచేసిన యాదగిరి బదిలీపై ఇక్కడకు వచ్చారు. శాలిగౌరారం తహసీల్దార్‌గా పనిచేసిన అన్వర్ హుస్సేన్ నెలరోజుల క్రితం సెలవుపై వెళ్లి అటునుంచి కొండమల్లేపల్లికి బదిలీ అయ్యారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మర్రిగూడ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ సుమాను అన్నారు.గురువారం మండల కేంద్రంలో పలు కాలనీల్లో మురికి వాడలను సందర్శించారు. కార్యక్రంలో ఎంపీడీఓ మున్నయ్య తదితరులున్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



నకిరేకల్ : వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చండూరు : ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా

నకిరేకల్ : ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రుణామాఫీ చేయక పోవడాన్ని నిరసిస్తూ గురువారం నకిరేకల్ లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా ఆయన నిర్వహించి మాట్లాటారు. రైతు రుణ మాఫీపై సీఎం రేవంతర్‌రెడ్డి మాట తప్పి మోసం చేశాడని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పెద్ద మోసమని, ఈ విషయంపై సీఎంతో పాటు మంత్రులు కూడా పొంతన లేని విధంగా ప్రకటనలు చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదన్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కోపుల ప్రదీప్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీలు తలారి బలరాం, మాద ధనలక్ష్మి నగేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు పల్‌రెడ్డి మహిందర్‌రెడ్డి, సోమ యాదగిరి, పెండెం సదానందం, సిలివేరు ప్రభాకర్, తక్కలపల్లి ప్రభాకర్‌రావు, పల్లె విజయ్, గుర్రం గణేష్, వెంకన్నగౌడ్, బోయిళ్ల కిషోర్, చౌగోని శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని ధర్నా

చండూరు : ఎలాంటి షరతులు విధించకుండా రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. షరతులు లేని రుణ మాఫీ చేయాలని డిమండ్ చేస్తూ గురువారం చండూరు ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వకుండా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మునుగోడు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాల బీఆర్ఎస్ పాల్గొన్నారు.

పవర్‌లూమ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న దండెంపల్లి సత్తయ్య

నల్లగొండ టౌన్: పవర్‌లూమ్ కార్మికులను గుర్తించి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పద్మశాలీ ఫంక్షన్ హాలులో తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు ఈఎస్ఐ ప్రమాదబీమా, గుర్తింపు కార్డులు, 50 ఏళ్లు నిండిన వారికి రూ. 6 వేలు పింఛన్ 120 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అర్హులైన వారికి రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. పద్మానగర్ ఏరియా అధ్యక్షుడు గంజి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెండెం రాములు, పసునూరి యోగానందం, సూరపల్లి భద్రయ్య, దేవులపల్లి గిరిబాబు, నిమ్మనగోటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ చానల్‌లో చెత్త తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



ఫీడర్ చానల్‌లో చెత్త తొలగించిన అధికారులు

మునుగోడు: మండలంలోని వివిధ గ్రామాల చెరువులకు నీరు పారే పలివెల ఫీడర్‌చానల్ కాల్వలో పేరుకుపొయిన చెత్త, తాటి మొద్దులను గురువారం ఐబీ అధికారులు తొలగింపజేశారు. మునుగోడు పెద్ద చెరువుతో పాటు ఎల్లగలగూడెం ఎర్రకుంట, జక్కలవారిగూడెం నడిమికుంట గ్రామాలకు పెద్ద వాగు ద్వారా నీరు పారించే పలివెల ఫీడర్ చానల్‌లో కంపచెట్లు, నరికివేసినా తాటి చెట్లతో పేరుకుపోయి వరద నీరు పారకుండా ఇబ్బందిగా మారడంతో గురువారం సాక్షి దిన పత్రికలో ఫీడర్ చానల్‌లో పేరుకుపోయినా ముళ్లకంప అనే శీర్షకతో కథనం ప్రచురించగా అధికారులు స్పందించారు. అధికారులు వెంటనే సిబ్బందితో ఆ కాల్వను శుభ్రం చేయించారు. ప్రధానంగా పలివెల ఫీడర్ చానల్ వద్ద కాల్వలోకి నీరు వచ్చే ప్రదేశంలోని చెత్తతో పాటు అక్కడా అక్కడా పేరుకుపొయినా చెత్తని తొలగించి నీరు పారేందుకు వీలుగా సిద్ధం చేశారు.

ఆలయ భూములకు హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి



వేణుగోపాల స్వామి ఆలయ భూములను పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత

నార్కట్‌పల్లి : దేవాదాయశాఖకు సంబంధించిన భూములను సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని గోపాలయపల్లి సమీపాన గల శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ, చెర్వుగట్టులోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాలకు సంబంధించిన భూములను పరిశీలించి మాట్లాడారు. భూములకు ఇరువైపులా హద్దురాళ్లు , బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భూములను టెండర్ ద్వారా కౌలుకు ఇచ్చి ఆ డబ్బులను ఆలయాల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ విజయలక్ష్మి, సుమతి, చెర్వుగట్టు దేవాలయం కార్యనిర్వహణాధికారి నవీన్‌కుమార్, వేణుగోపాలస్వామి ఇన్‌చార్జి మేనేజర్ అంబటి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ ఏర్పాటు



ట్రాక్టర్లకు జీపీఎస్ మిషన్లు బిగిస్తున్న సిబ్బంది

మునుగోడు: గ్రామ పంచాయతీల్లో చేత్తను సేకరించే ట్రాక్టర్లకి జిల్లా అధికారులు జీపీఎస్ మిషన్లని ఏర్పాటు చేశారు. గురువారం మునుగోడు మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి మండలంలోని 26 గ్రామ పంచాయతీ ట్రాక్టర్లని రప్పించి జీపీఎస్ మిషన్ బిగించారు. దీంతో ఆ ట్రాక్టర్లు గ్రామ అవసరాలకు తప్ప ఇతర ప్రైవేటు అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు.

నిబంధనలు ఎత్తివేయాలి

నకిరేకల్ : రైతు రుణమాఫీపై నిబంధనలు ఎత్తివేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్‌లోని వ్యవసాయాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం మహిళ విభాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీలా మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు యానాల కృష్ణారెడ్డి, బిచేనేపల్లి ప్రకాష్‌రావు, మర్రి వెంకటయ్య, వెంకటరమణరెడ్డి, ఆకుల భాస్కర్, పరమప్ప, లక్ష్మీనర్సు పాల్గొన్నారు.

24న స్పాట్ కౌన్సెలింగ్

నకిరేకల్ : నకిరేకల్‌కు మంజూరై నార్కట్‌పల్లి మండలం చెరువు గట్టులో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 40 సీట్ల ఖాళీలను భర్తీ చేసేందుకు ఈనెల 24న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ స్పాట్ కౌన్సెలింగ్‌లో సీటు పొందేవార 2024 మార్చి ఎస్సెస్సీ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెత్త సేకరణ రిక్షాల తరలింపు

కేతేపల్లి: కేతేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిరుపయోగంగా ఉన్న చెత్త సేకరణ రిక్షాలను అధికారులు అక్కడి నుంచి తరలించారు. నిరుపయోగంగా చెత్త సేకరణ రిక్షాలు అనే శీర్షికన సాక్షి పత్రికలో ఇటీవల ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. చెత్త సేకరణ రిక్షాలు ఏళ్ల తరబడి నుండి నిరుపయోగంగా ఉండటంతో అవి ఉపయోగించేందుకు వీలులేనంతగా శిథిలావస్థకు చేరాయి. దీంతో అధికారులు రిక్షాలను పాత ఇనుము సామానుల దుకాణంలో విక్రయించారు. విక్రయించగా వచ్చిన రూ.7100 సొమ్మును కేతేపల్లి గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు.

అమిత్‌రెడ్డికి అభినందనలు

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా అమిత్‌రెడ్డిని తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించడంతో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం హైదరాబాద్‌లోఅమిత్‌రెడ్డిని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

కేతేపల్లి: రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కేతేపల్లి ఏఓ పురుషోత్తం అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని తెలిపారు. కేతేపల్లిలోని రైతు వేదికలో పలువురు రైతుల నుంచి గురువారం ఆయన రుణమాఫీ దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలోని పేరు తేడా ఉండటం,పట్టాదారు పాసుబుక్కు లేకపోవటం, నోడేటా ఫౌండ్ తదితర సాంకేతిక కారణాల వల్ల కొందరు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు.



రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఓ

సంక్షిప్త సమాచారం

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నార్కట్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. ఈనెల 21న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక మండల విద్యాధి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన వ్యక్తం చేసి ఎంఈఓకు వినతిపత్రం సరమర్పించారు. కార్యక్రమంలో చింత సంగీత, బత్తిని సుజాత, కొప్పు అండాలు, కల్లూరి అండాలు తదితరులు ఉన్నారు.

ఆలయ గోపుర నిర్మాణానికి శంకుస్థాపన

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు వద్ద ఉన్న సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద శ్రీగోదాదేవి, ఆళ్వారుల ఆలయాలపై గోపుర నిర్మాణానికి గురువారం ఆలయ వంశపారంపర్య ధర్మకర్తల నేతృత్వంలో నిర్మాణదాతలు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో చామల సురేందర్‌రెడ్డి, వెంకరమణారెడ్డి, కొయ్యడ రవీందర్, ఆలయ ధర్మకర్తలు శేషభట్టర్ రత్నమాచార్యులు, నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యులు పాల్గొన్నారు.

చిన్నారుల చదువుకు చేయూత

చిట్యాల: పట్టణానికి చెందిన పాల లింగస్వామి ఇటీవల మృతిచెందాడు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న అతని ముగ్గురు పిల్లలైన అక్షర, తేజస్విని, హరిహరన్ చదువు ఫీజులకు ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏనుగు అంజిరెడ్డి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న మృతుడు లింగస్వామి ముగ్గురు పిల్లల ఫీజులు రూ.30వేలను గురువారం పాఠశాలలో చెల్లించారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి ముత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. గురువారం ముత్తమ్మ కుటుంబసభ్యులను జిల్లా కాంగ్రెస్ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ పరామర్శించారు. మృతురాలి కుటుంబసభ్యులకు రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, చీమల వీరేశం, అర్రూరీ నర్సింహ, కాటం సత్తయ్య, గోలి మహేష్, అంశల శ్రవణ్, మంకాల నరేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయం పనులు ప్రారంభం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో అసంపూర్తిగా మిగిలిన గ్రంథాలయం పనులను ప్రత్యేక అధికారి, తహసీల్దారు రాములు గురువారం ప్రారంభించారు. ఇటీవల ఎస్‌డీఎఫ్ నిధులు 10లక్షలు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో మంజూరయ్యాయి. కార్యక్రమంలో కార్యదర్శి షఫీ, డీసీసీ ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, పట్టణ అధ్యక్షుడు సామల యాదయ్య, నామని బుచ్చయ్య, భీమగాని మల్లేశం, పగిళ్ల యాదయ్య, పెద్దగాని రాఘవేందర్, చెరుపల్లి సత్తయ్య, రమేష్, పగిళ్ల శంకరయ్య పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం, డిప్యూటీ సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు

నల్లగొండ : విద్యుత్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం సంతోషదాయకమని విద్యుత్ అకౌంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ హరీష్ కుమార్ అన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడంపై గురువారం పట్టణంలోని ఎస్ఈ కార్యాలయ ఆవరణలో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలలో పలు ఆటంకాలతో గత ఏడున్నర సంవత్సరాలుగా ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కకుండా పోయాయని తెలిపారు. ఉద్యోగ సంఘాల పోరాట ఫలితంగా ప్రభుత్వం ప్రమోషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఖాళీ అయిన ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయబోతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సర్కిల్ నాయకులు వెంకటేశ్వర్లు, పాండురంగ, తోట వెంకటేశ్వర్లు, రామారావు, కిషన్, క్రాంతికుమారి, మేరిజ్యోతి, సునీత పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఐటీ హబ్ ఎదుట ఆందోళన



నల్లగొండలోని ఐటీ హబ్‌లో సిబ్బంది వివరాలు తెలుసుకుంటున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : ఐటీ హబ్ కట్టించామని ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న గత పాలకులు కంపెనీలు తేవడంతో విఫలమయ్యారని, ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఐటీ కంపెనీలతో మాట్లాడి ఇక్కడ ఐటీ హబ్‌లో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజుయాదవ్ డిమాండ్ చేశారు. ఐటీ కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం నల్లగొండ పట్టణంలోని ఐటీ హబ్ ఎదుట ఆందోళన చేశారు. అంతకు ముందు ఐటీ హబ్‌లో ఉన్న కంపెనీలు, పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఐటీ హబ్ ఉన్న కనీసం 50 మంది కూడా ఉపాధి లేదని, గతంలో ఐటీ మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న మంత్రి కోమటిరెడ్డి ఐటీ కంపెనీలను తీసుకువచ్చి యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, పోతెపాక సాంబయ్య, గుర్రం వెంకన్న, పెరిక మునికుమార్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి



మునుగోడులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

కేతేపల్లి: మాదక ద్రవాల్య నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఆర్‌డీఏ డీపీఎం డి.మోహన్‌రెడ్డి కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై గురువారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో కేతేపల్లిలో నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత డ్రగ్స్, గంజాయి బారిన పడితే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. గ్రామాల్లో ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా టోల్‌ఫ్రీ నంబర్ 8712670266 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఏఓ బి.పురుషోత్తం, ఏపీఎం బి.యాదమ్మ, ఏఎస్ఐ శ్రీనివాస్, సీసీలు మట్టి ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్, రమణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు వినోద పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు సహకరించాలి

మునుగోడు: యువతని చెడుమార్గంలో నడిపించే గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ పూజ కోరారు. గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనకు చేపట్టిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గంజాయి కారణంగా యువత జీవితాలు పాడైపోవడంతో పాటు అనేక నేరాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం మైహేశ్వర్‌రావు, పంచాయతీ అధికారి స్వరూపారాణి, సీసీలు శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలి

నల్లగొండ టౌన్: చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలను కల్పించి ఆత్మహత్యలను నివారించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగిన చేనేత కార్మిక సంఘం సమావేశంలో మాట్లాడారు. ఉపాధి కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న చండూరుకు చెందిన చేనేత కార్మికుడు పులిపాటి అంజయ్య కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చేనేత కార్మికులు నేసిన వస్త్రాలకు సరైన మార్కెట్ లేక వస్త్ర నిల్వలు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో దండెంపల్లి సత్తయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, గంజి నాగరాజు, కర్నాటి శ్రీరంగం, తిరందాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



పెర్మకొండారంలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ

కట్టంగూర్ : నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని ఏపీఓ రాంమోహన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నాటుదాం ఒక చెట్టు- అమ్మపేరు మీద కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశావర్కర్‌లు, ఎఫ్ఏలు, అంగన్‌వాడీ టీచర్స్, టీఏలు, ఏఈఓ పరుశురాం, ఈసీ శ్రీధర్‌రావు ఉన్నారు.

శాలిగౌరారం: వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని పెర్కకొండారం గ్రామంలో గురువారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ×నాటుదాం ఒకచెట్టు అమ్మపేరు మీద¥ అనే నినాదంతో మొక్కలను నాటారు.

చండూరు : చండూరు మండలం కొండాపురం యూపీఎస్ ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం వనమహోత్సవం నిర్వహించారు. అమ్మ పేరు మీద ఒక్క చెట్టు నాటుదాం అనే నినాదంతో డంప్ యార్డ్, తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు భూతం ముత్యాలు, గ్రామ కార్యదర్శిపాండురంగం తదితరులు పాల్గొన్నారు

పిల్లర్స్‌తో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

చిట్యాల: పట్టణంలో జాతీయ రహదారిపై సిమెంటు పిల్లర్స్‌తో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అఖిల పక్షాల నాయకులు డిమాండ్‌చేశారు. చిట్యాలలో మట్టికట్టతో కూడిన ప్లేటోవర్ బ్రిడ్జి నిర్మాణం కాకుండా పిల్లర్స్‌తో కూడిన ప్లేటోవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూసీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం చిట్యాలలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆమోదయోగ్యంగా బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, అర్రూరీ శ్రీను, వనమా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి ఉమాశంకర్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, కోనేటి ఎల్లయ్య, మాస శ్రీనువాస్, శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



తూర్పుబాయిగూడెంలో బోనాలతో మహిళలు



నకిరేకల్‌లో..

కట్టంగూర్ : మండలంలోని దుగినవెల్లి, తూర్పుబాయిగూడెం, పెద్దోనిబాయి, మల్లారం గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మ పండుగను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. దుగినవెల్లి, తూర్పబాయగూడెం గ్రామాల్లో ఎండ్ల బండ్లపై. ట్రాక్టర్‌లపై ప్రభలను ఊరేగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని 18వ వార్డులోని ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో టీపీసీసీ నేత దైద రవీందర్, ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

చండూరు(గట్టుప్పల్) : దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చాపల మారయ్య స్పష్టం చేశారు. గురువారం రిలే దీక్షలు మూడో రోజుకు చేరాయి . కార్యక్రమంలో బొట్టు శివకుమార్ కర్నాటి మల్లేశం, కర్నాటి సుధాకర్, యాదగిరి టేకుమట్ల కృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నాంపల్లి : డిండి ఎత్తి పోతల పథకం కింద చేపడుతున్న రిజర్వాయర్ల డీపీఆర్ ఆమోదించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి గురువారం తహసీల్దార్ దేవసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పల్లేటి వెంకటయ్య,గడ్డం గురుమూర్తి, లక్ష్మయ్య ఉన్నారు.